అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

వెల్దుర్తి: మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

వెల్దుర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

పాంబండలో బోరుమోటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

- గత ప్రభుత్వ నిధులు రద్దు
- నెలలు గడిచినా అందని కల్యాణలక్ష్మి చెక్కులు
- ప్రారంభం కాని అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ధ్వజం

వెల్దుర్తి, ఫిబ్రవరి 24: నియోజకవర్గ అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంటున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వెల్దుర్తికి వచ్చిన ఎమ్మెల్యే నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కల్యాణలక్ష్మి చెక్కులు వచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా మంత్రులు వస్తారంటూ అడ్డుకుంటున్నారన్నారు. మంత్రులు రాకపోవడంతో చెక్కుల పంపిణీ నిలిచిపోయిందని, దీంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వకుండా అడ్డుకునే దుష్టితి నెలకొన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా తులం బంగారం ఇస్తే లబ్ధిదారులు సంతోషపడేవారని, మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన రూ.లక్ష ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.12 కోట్ల నిధులు వచ్చినా, వాటిని నిలిపేశారని, పనులు ప్రారంభం కాలేదని, మహ్మద్‌నగర్, చండూర్ గ్రామాల్లో సబ్‌స్టేషన్ల శంకుస్థాపనలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే కోటా కంటే అధిక నిధులు తెచ్చి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పనులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.68 కోట్లతో తండాల రోడ్లు, ఎస్‌డీఎఫ్ నిధులు, నర్సాపూర్ మున్సిపల్ నిధులు రూ.40 కోట్లు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. కౌడిపల్లిలో 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో రెండు 60 ఎంబీఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా, ఎవరికీ తెలియకుండా 60 ఎంబీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటికి తరలించి, ఇక్కడ 16 ఎంబీఏ ట్రాన్స్‌ఫార్మర్ బిగించారని ఆరోపించారు. దీంతో లోవోల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి కరెంట్ సమస్యను పరిష్కరించాలన్నారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. తాను ప్రతిపాదించి పంపించిన వాటిని నిధులు వస్తే వాటిని తాము తెచ్చామంటూ కాంగ్రెస్ నాయకులు ఆర్భాటాలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసినా కాంగ్రెస్ వాటిని అమలుచేయడం లేదని, రేషన్ కార్డులు ఇస్తామంటూ చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. మళ్లీ దరఖాస్తులు అంటూ, ఎన్నికల నియమావళి అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ నమ్మబలికి ఇప్పుడు నిబంధనల పేరుతో కొర్రీలు పెడుతుందన్నారు. 45 గజాల్లో ఇల్లు కట్టుకునే వారికి అని, ఇప్పుడు కొత్తగా ఇండ్లు ప్రారంభించే వారికి మాత్రమే పథకం వర్తిస్తుందని, ఒక ఇంటికి ఒకరికి ఇల్లు అని, కారు, ట్రాక్టర్ ఉంటే ఇవ్వమంటూ, రూ.1.50 లక్షల ఆదాయం ఉన్న వారికి ఇల్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. శివ్వంపేట మండలం పోతులబోగుడ నుంచి వెల్దుర్తి మీదుగా పిల్లికోటాల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. వెల్దుర్తి-దామరంచ-పోతంశెట్‌పల్లి-అంసాన్‌పల్లి-కొల్చారం రోడ్డు, మాసాయిపేట-ధర్పల్లి-మెదక్ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. అవి కూడా త్వరలోనే మంజూరవుతాయన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

వెల్దుర్తి పంచాయతీ శేరీల గ్రామంలో యాదవుల కులదైవం మల్లన్న స్వామి జాతర జరిగింది. మహిళలు డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ బోనాలు ఊరేగించి, అగ్నిగుండాల మీదుగా వెళ్లి మల్లన్నకు సమర్పించారు. అనంతరం మల్లన్న కల్యాణం జరిపించారు. స్వామి వారికి పట్టువస్త్రాలు, ఓడిబియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.

మహేశ్‌గుప్తా సేవలు అభినందనీయం

శివ్వంపేట, ఫిబ్రవరి 24: మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలంలోని పాంబండలో యాదవ సంఘం సభ్యుల కోరిక మేరకు మల్లన్నగుడి వద్ద మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరుమోటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు చేస్తున్న మహేశ్‌గుప్తాను అభినందించారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ఉసిరికపల్లి కమాన్ నుంచి పోతులబొగుడ వరకు వేసిన బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన డబుల్‌రోడ్డు పనుల మొదటిదశ పూర్తి అయ్యిందని, రెండో దశలో చండి గ్రామం నుంచి అనంతారం చౌరస్తా వరకు వేయాల్సి ఉందన్నారు. ఆ రోడ్డు పనులు కూడా త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సీనియర్ నాయకులు కృష్ణారావు, ప్రతాప్‌రెడ్డి, తోటనర్సింలు, యాదాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, నాయకులు శాఖారంశ్రీను, శ్రావణ్, భూమయ్య, శ్రీశైలంయాదవ్, చెన్నానాయక్, మైసయ్యయాదవ్, యాదవసంఘం సభ్యులు ఉన్నారు.

సివిల్ సర్వీస్ అధికారులకు కలెక్టర్ అతిథి ఉపన్యాసం

అకాడమిలో ఉపన్యాసం ఇస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరిలో నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అకాడమీలో వివిధ దేశాల సివిల్ సర్వీస్ అధికారులకు కలెక్టర్ రాహుల్‌రాజ్ అతిథి ఉపన్యాసం అందించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎన్‌సీజీజీ ఆధ్వర్యంలో సౌత్ ఈస్ట్ ఆసియా, ఇండియన్ ఓసియన్ రీజియన్‌కు సంబంధించిన దేశాల సివిల్ సర్వెంట్స్‌కు స్థానిక పాలనలో సామర్థ్యాల పెంపు అనే అంశంపై శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను ఆహ్వానించారు. స్థానిక పాలనలో సమర్థ్యాల పెంపుపై ఉపన్యాసం ఇచ్చారు. తెలంగాణలో అమలవుతున్న స్థానిక పాలనపై సుదీర్ఘంగా తన అనుభవాలను పంచుకున్నారు. ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వాళ్లందరికీ సలహాలు, సూచనలు ఇచ్చారు. గతేడాది బంగ్లాదేశ్ స్థాయి సివిల్ సర్వీస్ అధికారులకు ఢిల్లీ, ట్రైనీ సివిల్ సర్వీసు అధికారులకు ముస్సోరి ఐఏఎస్ అకాడమీలో కలెక్టర్ తన అనుభవాలను పంచుకున్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

ఏఐ టెక్నాలజీ గురించి వివరిస్తున్న ఎంఈవో యాదగిరి

నిజాంపేట, ఫిబ్రవరి 24: చదువులో వెనుకబడిన విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈవో యాదగిరి అన్నారు. సోమవారం నిజాంపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో సందర్శించారు. పాఠశాల స్థాయిలో కంప్యూటర్‌లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వినియోగంపై విద్యార్థులకు వివరించారు. ఏఐ వినియోగంతో చదువులో వెనుకబడిన విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, ఫిబ్రవరి 24: నిజాంపేటకు చెందిన చింతాకుల రాజు (40) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు చల్మెటి నరేందర్ బాధిత కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేశ్‌కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వికాస్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలతో పాటు, అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు అనారోగ్యం పాలైతే కార్పొరేట్ దవాఖానల్లో చికిత్స అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, రహమత్ అలీ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు స్లిప్పులు పంపిణీ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 24: ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు స్లిప్పులను గ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తున్నారు. సోమవారం చండూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు శశికళ, యాదమ్మ ఓటరు స్లిప్పులు పంపిణీచేశారు.

ఉపాధ్యాయుడు రమేశ్‌పై చర్యలు తీసుకోవాలి

నిజాంపేట, ఫిబ్రవరి 24: కల్వకుంట పాఠశాలలో విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తించిన సోషల్ టీచర్ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకుడు బండారి ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సమయంలో వారం రోజుల క్రితం ఉపాధ్యాయుడు రమేశ్ విద్యార్థులతో బాత్రూమ్‌లను శుభ్రం చేయించారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. ఉపాధ్యాయుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

నర్సాపూర్, ఫిబ్రవరి24: నర్సాపూర్‌లోని గోల్డెన్ చికెన్ సెంటర్ పక్కన గల యాక్సిస్ బ్యాంకు ఏటీఎంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తులు ఏటీఎంలోకి చొరబడి ఏటీఎం మిషన్‌ను ధ్వంసం చేసి డబ్బులు దొంగిలించడానికి విఫల యత్నం చేశారు. కాని ఏటీఎంలో నుంచి డబ్బులు రాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. యాక్సిస్ బ్యాంకు చానల్ ఎగ్జిక్యూటివ్ నీరుడి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నిజాంపేట, ఫిబ్రవరి 24: రాంపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌గౌడ్, ఇందిర దంపతుల కుమారుడు ఉపేందర్‌గౌడ్ వివాహం ఎల్లమ్మ ఆలయంలో సోమవారం జరిగింది. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు తిరుమల్‌గౌడ్, సంగు స్వామి, కోఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్‌అజీజ్, గౌస్, నాయకులు దుబ్బరాజుగౌడ్, నాగరాజు, వెంకటస్వామిగౌడ్, అంజాగౌడ్, మావురం రాజు, ఫాజిల్, యాదగిరి, రంజిత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

విరబూసిన మోదుగ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 24: వేసవిలో చెట్ల ఆకులు రాలుతాయి. కానీ మోదుగ చెట్టు నిండుగా విరబూస్తుంది. దీంతో అడవికే అందం వస్తుంది. శివరాత్రి రోజు ఈ పూలతో పూజించడం ప్రత్యేకం. సహజసిద్ధంగా లభించే ఈ పూలతో హోలీ పండుగకు రంగులు తయారు చేస్తుంటారు.

శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

లక్ష్మీపూర్ శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 24: మఖ్ఖ లక్ష్మీపూర్‌లో నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ స్వప్నా శ్రీనివాస్, నాయకులు పెరుమాండ్లగౌడ్, అంజిరెడ్డి, గోవింద్‌రావు, పోచయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 24: అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు.

చిన్నశంకరంపేటలో భైరవుడి అరుదైన విగ్రహం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 24: చిన్నశంకరంపేటలోని సోమేశ్వరం ఆలయంలో భైరవుడి అరుదైన విగ్రహం ఉన్నదని చరిత్ర పరిశోధకుడు, తెలంగాణ చరిత్ర బృంద సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. శివాలయాన్ని పరిశీలించి, ఆలయంలో ఉన్న శిల్పాల్లో భైరవుడి విగ్రహం అరుదైనది, చాళుక్యుల కాలం నాటిదని అని పేర్కొన్నారు. భైరవుడి శిల్పాలు అనేకం ఉంటాయి కానీ ఈ శిల్పంలో అదనంగా భైరవుని కుడివైపున భైరవి శిల్పం చెక్కి ఉందని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగి

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పలువురు ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించాలని, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్‌లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని డీఆర్డీవో పీడీ తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష



నర్సాపూర్‌లో రిలే నిరాహారదీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 24: గుమ్మడిదల మండలం ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డును వ్యతిరేకిస్తూ నర్సాపూర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్ష 8వ రోజుకు చేరుకున్నది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్‌యార్డు రద్దు చేసేవరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళీయాదవ్, రాజుయాదవ్, భిక్షపతి, కృపాచారి, కుమార్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యజమానులు లైసెన్స్ కలిగి ఉండాలి

రికార్డులు పరిశీలిస్తున్న డీఏవో విన్సెంట్ వినయ్‌కుమార్

నర్సాపూర్, ఫిబ్రవరి 24: విత్తన, ఎరువులు, పురుగుల మందుల దుకాణదారులు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి విన్సెంట్ వినయ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం నర్సాపూర్‌లోని విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సందర్శించారు. మందుల నాణ్యత, విక్రయాలను పరిశీలించారు. ఎరువులు పీవోఎస్ మెషీన్ ద్వారానే ఎమ్ఆర్‌పీకే విక్రయించాలన్నారు. డీలర్లు రిపోర్టులు, స్టాక్ రిజిస్టర్లు ఆప్‌డేట్ చేయాలని ఆదేశించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏవో దీపిక ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ నగేశ్

పోస్టర్‌ను విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ నగేశ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్లకు శిక్షణ నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటింగ్ గోప్యతను కచ్చితంగా అమలయ్యేలా చూడాలని, 26న ఉదయం 9 గంటలకు జిల్లాలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలని సూచించారు. నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారితో సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్‌లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

28 వరకు మహిళా సాధికారత వారోత్సవాలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ నగేశ్ తెలిపారు. మహిళలకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం, గృహ రుణాలు, ఉద్యోగినులకు, స్వయం ఉపాధి పొందానలే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ట్రాన్స్ ఉమెన్స్‌కి, దివ్యాంగులకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామన్నారు. 25న జిల్లా కేంద్రంలో 2K రన్ నిర్వహిస్తామన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు రామలింగేశ్వరాలయం ముస్తాబు

ఉత్సవాలకు ముస్తాబైన రామలింగేశ్వరాలయం

చిలిపిచెడ్, ఫిబ్రవరి 24: మహాశివరాత్రి ఉత్సవాలకు చండూర్‌లో రామలింగేశ్వరస్వామి ఆలయం ముస్తాబవుతున్నది. 26న మహా శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 27న ఎడ్ల బండ్ల ఊరేగింపు, 28న పాచిబండ్లు, రథోత్సవము, 29న లంకా దహనం ఉంటుందని ఆలయ పూజారి మురళిధర్ శర్మ తెలిపారు.

తునికి నల్ల పోచమ్మ ఆలయానికి రూ.27లక్షల ఆదాయం

కౌడిపల్లి, ఫిబ్రవరి 24: మండలంలోని తునికి గ్రామంలో వెలిసిన తునికి నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు, మాజీ చైర్మన్ల సమక్షంలో సోమవారం వేలం పాట నిర్వహించారు. రూ. 27లక్షల 12వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రంగారావు తెలిపారు. కొబ్బరి కాయలకు రూ.18 లక్షల 30 వేలు, టెంట్‌హౌజ్, వంట పాత్రలకు రూ.8లక్షల 45వేలు, జాతర నిర్వహణ సమయంలో 4రోజుల పాటు ఆలయానికి వచ్చే రోడ్డుకు రెండు వైపులా వాహనాల పార్కింగ్ కోసం రూ.37వేలు వేలం పాటలో పాడారు. దుకాణాల సముదాయాలకు వేలం పాట నిర్వహించగా, ఎవరూ ముందుకు రాలేదు. దీంతో మడిగెల పాటను వాయిదా వేశారు. ఈ వేలం పాటలో పర్యవేక్షకుడు కూచన్‌పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్పీల కుటుంబాలకు ఆర్థిక సాయం

చేగుంట, ఫిబ్రవరి 24: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరు కుటుంబాలకు వెల్దుర్తి ఎంఈవో యాదగిరి, మండల నోడల్ అధికారి సీతారాం ఆర్థిక సాయం అందించారు. చేగుంట మండలం కర్నాల్‌పల్లి సమీపంలోని 10 రోజుల క్రితం మక్కరాజిపేట కాంప్లెక్స్‌లో సీఆర్పీలుగా పనిచేస్తున్న జేత్రరాం తండాకు చెందిన రమేశ్, చందాయిపేటకు చెందిన ఎర్ర శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబసభ్యులను అధికారులు యాదగిరి, సీతారాం పరామర్శించి, రూ.60వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మక్కరాజిపేట కాంప్లెక్స్ హెచ్ఎం అమర్‌శేఖర్‌రెడ్డి, సీఆర్పీలు రాజు, ఆగమయ్య, రమేశ్, వినోద, ఉపాధ్యాయుడు విజయసేనారెడ్డి తదితరులు ఉన్నారు.

యుద్ధప్రాతిపదికన ఫుట్‌పాత్ క్లీన్

మణికంఠ హార్డ్‌వేర్ దుకాణం ఫుట్‌పాత్ నుంచి సామగ్రిని తీసుకెళ్తున్న పారిశుధ్య కార్మికులు

నర్సాపూర్, ఫిబ్రవరి 24: మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై పక్కన గల ఫుట్‌పాత్‌పై ఉన్న సామగ్రిని సీజ్ చేసి ట్రాక్టర్లలో మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన యథేచ్ఛగా ఫుట్‌పాత్ ఆక్రమణ అనే శీర్షికకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మణికంఠ హార్డ్‌వేర్ దుకాణదారుడు ఫుట్‌పాత్‌పై ఉంచిన హార్డ్‌వేర్ సామగ్రిని, మిగతా దుకాణాల ఎదుట గల సామగ్రిని పారిశుధ్య కార్మికులు సీజ్ చేసి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. మరోమారు ఫుట్‌పాత్‌పై సామగ్రి పెట్టమని లెటర్ రాయించుకుని, సామగ్రిని తిరిగి ఇచ్చేశారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు మాట్లాడుతూ మరోసారి ఫుట్‌పాత్‌పై సామగ్రి పెడితే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫుట్‌పాత్‌పై సామగ్రి పెడితే మున్సిపాలిటీ తీసుకునే ఏ యాక్షన్‌కైనా తామే బాధ్యులమని నాలుగు దుకాణదారుల నుంచి లెటర్ తీసుకున్నారు.

ఐఐటీహెచ్‌లో అడ్వాన్స్‌డ్ కెమికల్ ఎడ్యుకేషనల్ హబ్ ప్రారంభం

సంగారెడ్డి, ఫిబ్రవరి 24(నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీహెచ్ లో జర్మనీకి చెందిన హైడెల్బర్గ్ యూనివర్సిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ కెమికల్ ఎడ్యుకేషనల్ హబ్‌ను సోమవారం ఆ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆండ్రియాస్ డ్రూవ్, ఐఐటీహెచ్ డీన్ నరహరిశాస్త్రి ప్రారంభించారు. ఈసందర్భంగా జర్మనీ కాన్సుల్ జనరల్ కాత్రిన్ మిసెరా లాంగ్ మాట్లాడుతూ ఐఐటీహెచ్